అమాయకుడుగా
కనిపించిన అతను
మృగంలా
ప్రవర్తించడానికి
కారణం?


# బహిష్కృతుడు

పెండ్యాల
సుబ్బారావు
కథ

రాంబాబును తలచుకుంటేనే నాగుండె కలచేస్తోంది. వాడిప్పుడు ప్రజలచేత తిరస్కృతుడు, సంఘానికి బహిష్కృతుడు. ప్రస్తుతం జైల్లో కాకీల చేతుల్లో వళ్ళంతా కుళ్ళబొడవబడి గొంగళీ పురుగులా ముడుచుకుని అంటుకట్టలా పడున్నాడు. రాంబాబు మంచివాడు, వాడు అమాయకుడు, వాడు పరోపకారి, నాకే కాదు మనో నేత్రం తెరచి మంచి చెడులు విడమర్చి చూసిన వారెవరికైనా రాంబాబు మంచివాడే! కానీ ఈ మాట పైకన్నావంటే ఈ సంఘం నన్నుకూడా వెలేయడం ఖాయం.

రాంబాబు ఎవరికీ ముద్దుల బాబు కాదు. మా ఇంటి పక్క పెద్ద అందమైన ఇంట్లో అద్దెకుంటున్న జనార్ధన్ గారి పని కుర్రాడు. చిన్నప్పుడే తల్లీ తండ్రీ పోతే జనార్ధన్‌గారు వాళ్ళ ఊరినుండి తెచ్చుకుని తనింట్లో పెంచుకుంటున్న కట్టు బానిస.

పద్దెనిమిదేళ్ళ లేత యవ్వనంలో కళ్ళల్లో ఎప్పుడూ ఆనందపు మెరుపుతో కొత్త యువ్వనం అవయవాల్లో నింపిన నవకత్వంతో తెల్లగా మిసమిసలాడుతూ, పొద్దుట లేచిన దగ్గరనుంచి రాత్రి పడుకోబోయేవరకూ అలుపు, సలుపూ లేకుండా చక్రం లా తిరుగుతూ ఇంటి పనీ బయట పనీ ఎంతో చురుగ్గా తెలివిగా చేసే నిత్యకర్మిష్ఠివాడు. పనిలో పనిగా చుట్టుప్రక్కల వాళ్ల అవసరాలకు కూడా సహాయపడే రాంబాబు మా వీధిలోని వాళ్ళందరికీ ఇష్టుడే. అటువంటి బంగారం లాంటి రాంబాబు ఈ రోజునీ హేయమైన, కిరాతకానికి పాల్పడ్డాడు. అలా అని ప్రజలంటున్నారు. డాక్టర్లు నిర్ధారించా




రు. పోలీసులు వీడిని శిక్షిస్తున్నారు. పేపర్లు అమ్మవేశాయి.

జనార్దన్‌గారు బ్యాంకులో ఆఫీసరు. ఆయన భార్య సువత్సల మరో బ్యాంకులో క్లర్క్. గత మూడేళ్ళుగా ఆ యింట్లోనే ఉంటున్నారు. వాళ్ళకు ఒకే ఒక్క పాప సునీత, ఊరికి కొంచెం దూరంలో వున్న ఇంగ్లీషు స్కూల్‌లో ఫస్ట్ స్టాండర్డ్ చదువు

తోంది. జనార్దన్, సువత్సల జంటను చూడగానే ప్రజెంటెడ్ కల్చర్‌ను వంటబట్టి ంచుకున్న మనుషులని ఇట్టే చెప్పవచ్చు. ఈ మూడేళ్ళలో జనార్దన్ వాతో మహా అయితే మూడుసార్లు మాట్లాడి ఉంటారు.

ఉదయం తొమ్మిదిన్నర కల్లా ఇద్దరూ ఫిలిం స్టార్లలా తయారయ్యి ఆయన స్కూటరు స్టార్ట్ చేస్తే ఆవిడ సుతారంగా చీర సరిచేసుకుని, సుకుమారంగా జుత్తు సవరించుకుని ఆయన వడుం చుట్టూ చెయ్యివేసి బ్యాంకుకు బయల్దేరడం, సాయంత్రాలు డార్లింగ్ అంటూ అతమా, డియర్ అంటూ ఆమె బిక్కుబిక్కుమంటూ చూసే సునీతకు "టాటా" అని చెప్పి సినిమాలకూ షికార్లకూ చెక్కేయడం వారికి నిత్య కృత్యం. ఈ మూడేళ్ళలో అనేక మార్పులొచ్చినా వీళ్ళ వరలిలో మాత్రం ఏ మార్పూ లేదు.

జనార్దన్‌గారికీ నాకూ ఉన్న కనక్షన్ కేవలం పేపర్ కనక్షన్ నేను 'హిందూ' రీడర్‌ను ఆయన 'క్రానికల్' కొంటారు. ఆదివారం రాంబాబు వచ్చి పేపరు తీసుకు వెడతాడు. మా వీధిలో వారికి వీరి వలుకే బంగారం.

సమస్త ఇంటిపని, తోటపని, బయటపని సునీత ఆలనా పాలనా స్కూల్‌కు తీసుకువెళ్ళడం తీసుకురావడం రాంబాబు బాధ్యత.

ఇలా సజావుగా సాగిపోతున్నవారి కుటుంబం ఈవాడు వార్తల్లోకి ఎక్కింది.

ఆ రోజు ఆఫీసు అయ్యాక ఇంటికి బయల్దేరాను. నా సైకిలు మా వీధి మలుపు తిరిగే సరికి మా ఇంటిముందు జనం గుమిగూడి వుండటం దూరంనుంచి చూసి నా గుండె దడదడ లాడింది. దగ్గర కొచ్చాక తెలిసింది. ఆ గుంపు జనార్దన్ గారింటి ముందర అని. ఇరుగు పొరుగు వాళ్ళు అరుగు లెక్కి మరీ చూస్తున్నారు. వాళ్ళింట్లోంచి ఎవరినో కొడుతున్న చప్పుడు అరుపులు, ఏడుపులూ వినిపిస్తున్నాయి. నేను ఇంట్లోకి రాగానే మా ఆవిడ మంచినీళ్ళు అందిస్తూ "చూశారా! ఎంత దారుణం జరిగిందో?" అంది.

"ఏమైందీ" అన్నాను నేను తోణక్కుండా 'ఆ రాంబాబు ఎంత దొంగ వెధవో చూడండి"

"ఏమైనా దొంగతనం చేశాడా?"

సర్లెండి దొంగతనంతో పోతే ఇంకేం బాగానే వుండును".

"మరేం చేశాడు?"

'మాన భంగం చేశాడు'.

నేను దిమ్మెరపోయాను. "అరే! విండా పద్దెనిమిదేళ్ళు లేవు — వాడు మానభంగం చేశాడా? వాడు చాలా మంచికుర్రాడే. అయినా ఆవిడ వాడికంటే పెద్దది. పైగా బలంగా ఉంటుంది. వాడికి అంత ధైర్యం ఎలా వచ్చిందే?"

"హా మాటలుతుంచేస్తూ" మానభంగం జరిగింది ఆవిడకు కాదు అంది.

"మరి? వాళ్ళు ఇంట్లో లేని సమయంలో ఎవరినైనా ఇంటికి తెచ్చాడా. దొంగ ముండలు ఎవరూ చూడకపోతే పరేసరి. చూస్తే మాత్రం అది 'రేప్' అని మగాడ్ని బుక్ చేసేస్తారు".

అయ్యో ఖర్మ అదేం కాదండీ బాబు.

రాంబాబు పాడు చేసింది. వాళ్ళ ఆరేళ్ళ పాప సునీతను'' అంది రహస్యం చెబుతున్నట్టుగా.

ఆ మాట వినగానే నావెత్తిమీద పిడుగు పడ్డట్టయ్యింది. వళ్ళు జలదరించింది.

చక్రాల్లాంటి కళ్ళను చిత్రంగా తిప్పుతూ ముద్దు ముద్దుగా బోల్డు కబుర్లు చెబుతూ, రోజు కోరకం ఫ్రెస్సుల్లో ముచ్చట గొలుపుతూ తిరిగే సునీత నా కళ్ళల్లో మెదిలింది. ఆ పాపకు ఇంత అన్యాయం జరిగిందా? నా కళ్ళలో అప్రయత్నంగా నీళ్ళూరాయి.

''వాడిని జనార్దన్ గొడ్డును బాదినట్టు బాదుతున్నారని'' మా ఆవిడ చెప్పింది.

పేపర్లలో అనేక నమ్మసఖ్యంగాని వార్తలను చదవడం వేరు. నేడు కళ్ళ ఎదురుగా జరిగిన వాస్తవాన్ని జీర్ణించుకోలేకపోయాను.

అంబ్లెన్స్ వచ్చింది. సునీతను తీసుకెళ్ళింది. మరికొంత సేపటికి ఇద్దరు కానిస్టేబుల్స్ వచ్చి రాంబాబును తన్నుకుంటూ ఈడ్చుకుంటూ తీసుకెళ్ళారు. జనులకు వినోదం అయిపోయింది. సర్దు మణిగారు. భయంకరమైన విశ్శబ్దం శాప గృహంలా జనార్దన్ ఇల్లు లైట్లు ఆర్పేయబడి శోకగృహంలా వుంది.

సాటి మనుషులకు రాగూడని కష్టం వస్తే ఓదార్చడం నా కనీస ధర్మం కనిపించింది. నేనూ మా ఆవిడ మొదటిసారిగా జనార్దన్ గారింటికి వెళ్ళాము. మా ఆవిడ ససేమిరా రానంది. తనకు ఇలాంటి పరిస్థితుల్లో ఏం మాట్లాడాలో తెలీదని రానని కచ్చితంగా చెప్పింది. నేను నచ్చచెప్పి బయల్దేరదీశాను. నన్ను చూడగానే ఆయన దోసిట్లో మొహం దాచుకుని బావురుమన్నాడు. పది నిముషాల వరకూ దుఃఖంతో కూడిన ఎక్కు తగ్గలేదు. నవ్వేటప్పుడుకంటే ఏడ్చేటప్పుడు దగ్గరుండే వాడే నిజమైన తోడు. అయిన్నెలా ఊరోర్చబెట్టాలో నాకు తెలీలేదు. హృదయానికీ హృదయానికీ వున్న ఆకర్షణశక్తి వల్లేమో నాకూ ఏడుపొచ్చింది. నేను దుఃఖం అదిమి



బాధ!

ముకుందం నరహరితో బాధగా అన్నాడు ''మీ భార్య పోయినందుకు బాధపడకండి. అంతా ఎప్పుడో ఒకప్పుడు పోవాల్సిన వాళ్ళమే...''

''నా బాధ అది కాదయ్యా బాబూ... ఓ సంవత్సరం వరకు నేను మళ్ళీ పెళ్ళాడకూడదు కదాని...''

''ఆ... ... !!!''

ఎ.ఉబ్బారెం (సికింద్రాబాద్)

పట్టి "ఏం టి సార్? ఇటు వంటప్పుడు మీరే ధైర్యంగా లేకపోతే ఎలాగండి ఒక్కసారి మీ మిసెస్ గురించి ఆలోచించండి.

ఈ రోజుల్ని బట్టి ఎటువంటి సమస్య వచ్చినా దానిని తట్టుకునేందుకు మెంటల్‌గా ప్రిపేర్ అయి ఉండాలి. గుండె రాయి చేసుకుని ఆ విషమ పరిస్థితిని అధిగమించాలి అన్నాను. నే చెప్పింది ప్రాక్టికల్‌గా ఎంత కష్టమో నాకు తెలుసు.

జనార్దన్ పెదవి విప్పాడు. అది కాదండీ మనకు ఎటువంటి కష్టాలు వచ్చినా మన బంధువులకు స్నేహితులకు తెలియబరచి సానుభూతి, సహకారాలు పొందుతాం. కానీ ఈ దౌర్భాగ్యం ఏమిటి?" ఆ పైన ఆయన గొంతును దుఃఖం నొక్కేసింది. ఆయన భార్య సువత్సల నాకు కనిపించలేదు. మా ఆవిడ లోపలికి వెళ్ళింది. ఆవిడను పలకరించడానికి. ఆవిడ ఏడుపు మాత్రం మధ్య మధ్య వినిపిస్తోంది. మేం రాత్రి పదిగంటల వరకూ అక్కడే ఉన్నాం. వాళ్ళు రాంబాబును ఎలా చూసింది వాడికి ఎన్ని సదుపాయాలు కలిగించింది దానికి వాడు చేసిన ఉపకారం ఇదని చాలా చెప్పారు జనార్దన్.

మర్నాటి ప్రముఖ దినపత్రికల లోపలి పేజీలో చిన్న వార్త "ఆరేళ్ళ పాపపై అత్యాచారం" అన్న శీర్షికతో అచ్చయ్యింది. వ్యక్తుల పేర్లు మాత్రం వార్తలో రాలేదు.

ఇది జరిగిన రెండు రోజులకు జనార్దన్ కుటుంబం ఇల్లు ఖాళీచేసి లారీలో సామాన్లు వేసుకుని ఇద్దరూ లాంగ్ లీవ్‌కు అప్లయి చేసి ఊరు విడిచి వెళ్ళిపోయారు.

సంబరాల రాంబాబు నేరపాల పాలయ్యాడు. ఒక చెడ్డ క్షణంలో తలెత్తిన దుశ్చర్య ఎందరి జీవితాలను తారుమారు చేసిందో.

కొందరి మీద మనకు కలిగే అవ్యాజమైన ప్రేమ కారణంగానేమో నాకు రాంబాబు మీద అసహ్యం కలగలేదు. కానీ రాంబాబు ఎందుకిలా చేశాడన్న ప్రశ్న నామెదడు దొలిచేసింది.

ఈనాడు గొప్పగా చదువుకుంటున్నవాళ్ళు, గొప్ప స్థానాలను అలంకరించినవాళ్ళు — వాళ్ళ ఉన్నతికి కారణం కేవలం వారి స్వశక్తి అంటే నేనంగీకరించను. కొందరి జీవితాలు వడ్డించిన విస్తరి. మరి కొందరివి విసరేసిన ఎంగిలాకు. ఈ రెండవ రకానికి చెందిన బాధాసర్ప ద్రష్టులకు నిజంగా అవకాశం ఇస్తే వస్తే! వీళ్ళల్లో మాణిక్యాల్లా ప్రకాశించేవారున్నారు. కానీ చాలామంది ఒక జీవితకాలంలో ఈ అవకాశానికి నోచుకోకపోవచ్చు. ఈ కోవకు చెందిన మనిషి రాంబాబు.

రాంబాబును కలిసేదాకా నా మనస్సు నిలవలేదు. ఈ రెండు రోజుల్లోనూ గుర్తుపట్టలేనంత మారిపోయాడు. నా మొహం చూడడానికి నాతో మాట్లాడడానికి ఇష్టపడలేదు. నేను ప్రేమగా పలకరించేసరికి కరిగి కన్నీరయ్యాడు.

ఏడుస్తూ 'నేను తప్పు చేశాను సార్. నాకు దయ్యం పట్టింది సార్, నేనెందుకలా చేశానో నాకే తెలీదు సార్! నాకు బతకాలని లేదు సార్! నన్ను చంపేయమని ఆ పోలీసులకు చెప్పండిసార్. నాకు ఉరిశిక్ష వేయమని చెప్పండి సార్! నా మొహం ఎవరికీ చూపించ[illegible] సార్!" అంటూ

కుమిలి కుమిలి ఏడ్చాడు. మేము వాడిని బుజ్జగించాము. అనునయించాము. నా మాటలు వాడి కాలిన హృదయానికి నవనీతంలా పనిచేశాయి. వాడి మనస్సు నాముందు పుస్తకంలా పరచాడు.

నా ఆలోచన కరక్టు. రాంబాబు చేసిన ఈ నీచమైన పనికి వెనకగల అసలు కారణం వాడు కొంతచెబితేనే కొంత ఊహించగలము.

ఒక విష బీజం నాటితేనే ఒక విష వృక్షం ఉద్భవించి శాఖోపశాఖలై విస్తరిస్తుంది. కానీ దురదృష్టం విత్తు నాటిన హస్తాలు తెరవెనుక వుంటాయి. శిక్షమాత్రం ఆ వృక్షానికే!

జనార్దన్, సువర్చల, ఎదుగుతున్న పిల్ల ఇంట్లో ఉందని, వయస్సు వస్తున్న ఓ కుర్రాడు ఇంట్లో ఉన్నాడని ఇంగిత జ్ఞానం లేకుండా హద్దుమీరిన శృంగార లోకాల్లో వళ్ళు తెలీని మోహంతో బాహాటంగా ప్రవర్తించడం రాత్రుళ్ళు తమ గదిలో 'బ్లూఫిలిం చిత్రాలు చూస్తూ సెక్స్ పెర్వర్ష న్‌తో వ్యవహరిస్తే'' దాని ఫలితం ఇది.

ఇల్లు మొత్తం రాంబాబుకు అప్పగించి అందరూ వాళ్ళ పనుల కోసం వెళ్ళిపోతే గదులన్నీ శుభ్రపరచే రాంబాబు యధేచ్ఛగా ఆ నీలి చిత్రాలను చూడడం, వారు చదివే బూతు సాహిత్యం చదవడంతో వాడిలోని మృగం ఎదిగింది. కొత్త రుచులు చూడాలని మనస్సు ఉవ్విళ్ళూరే వయస్సది. ఈ దశలో ప్రతి మనిషిలోనూ ఓ గొంగళీ పురుగు లాంటి చెడు తలపులు అంతర్గతంగా వుంటాయి. రోడ్డుమీదకు వస్తే చాలు బూతు సాహిత్యం. స్త్రీల అంగాంగ ప్రదర్శనలతో వ్యాపార ప్రకటనలు, సభ్య సమాజం సిగ్గుతో చితికిపోయే, అర్ధనగ్న అసభ్య భంగిమల ఇంగ్లీషు చిత్రాల పబ్లిసిటీ పోస్టర్లు ఎదిగీ ఎదగని మనస్సులపై వీటి ప్రభావం ఎలా వుంటుంది? మనిషి, మనీ — షి యావలో పడి తాము తమ వారసులకు మార్గదర్శకుల మన్న మాట మర్చిపోయున్నారు. మనం

## పాదాల అందం!



చాలామందికి పాదాలు పగిలి చాలా అసహ్యంగా కన్పిస్తూ ఉంటాయి. అలాటివారికో చిట్కా వైద్యం! రాత్రి పడుకోబోయేముందు వెచ్చటి కొబ్బరినూనె రాసి, రాత్రంతా సాక్స్ వేసుకుని పడుకోండి. ఉదయం లేవగానే 15 నిముషాలు పాదాల్ని వేడినీటిలో ఉంచి, పాత టూత్ బ్రష్‌తో అరికాళ్ళ పగుళ్లను బాగా రుద్ది శుభ్రం చెయ్యాలి! ఇలా కనీసం పది రోజులు వరుసగా చేస్తే... మీ పాదాల పగుళ్ళు మాయమయి అందంగా మెరుస్తాయి! ప్రయత్నించి చూడండి మరీ!!

—జూపిటర్.

వాటుతున్న ఈ విషబీజాల ఫలితం అనూహ్యం, అతి దారుణం, నా మెదడు పగిలిపోతోంది.


రాంబాబుకు ఆరోజు ఓ అవకాశం చిక్కింది. అతను చదివిన, చూసిన దృశ్యాలు అతని మెదడంతా నిండిపోయాయి. ఆ రోజు సునీతకు స్కూలు శలవు. ఆ అతనిలోని మృగం మనిషిని మింగేసింది. — ఫలితం సరిదిద్దుకోలేని ఈ గోరం జరిగిపోయింది. తల కెక్కిన మైకం నేల దిగాక తెలిసిది జరిగిన ఘోరం. కానీ ఇప్పుడేం చెయ్యగలం.

నంధన వనాల్లా తీర్చి దిద్దుకోవలసిన మన జీవన వనాలలోకి మనం చీడపురుగుల్ని జారవిడచి తరవాత గుండెలు బాదుకుంటే ప్రయోజనం ఏమిటి?

ఎదిగే వయస్సులో వచ్చే గొంగళీ పురుగుల్లాంటి ఆలోచనలను ముందే పసిగట్టి వాటికి గూడు కట్టి సమాధి చేస్తే రేపు అవే మనస్సుల్లోంచి శీతాకొక చిలుకల్లాంటి రంగు రంగుల ఆలోచనలు ప్రభవిస్తాయి.

ఈ రోజు మనకు కనిపించిన రాంబాబును చిత్రవధ చేశాం. ఇలాంటి రాంబాబులు ఎంతోమందిని తయారు చేస్తున్న మన వ్యవస్థను మార్చుకునే బాధ్యత మనకు లేదూ!

నా అంతరాత్మకు తెలుసు రాంబాబు నిర్దోషి అని కానీ ఎవరైనా నమ్ముతారా? నా వాదనతో ఏకీభవిస్తారా?



డిజైన్: అన్నపూర్ణ (చిత్తూరు)